పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

- ఎమ్మెల్యేలు శంకర నారాయణ, డాక్టర్ తిప్పేస్వామి

సోమందేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మంచేపల్లి, హుస్సేన్ పురం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ, బ్రోచర్ అందించారు. ప్రతి నెలా 1వ తేదీ ఇంటికే పింఛన్ అందుతోందని, వైఎస్సార్ చేయూత, అమ్మఒడి, తదితర పథకాలూ అందుతున్నాయని, అన్నివిధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు సిఫార్సు చేసిన వారికే పథకాలు అందేవన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. ఇంకా అర్హత ఉండి సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోతే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి పేదవాడికీ పక్కా గృహం ఉండాలన్న సంకల్పంతో జగనన్న కాలనీల పేరిట ఊర్లకు ఊర్లు వెలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, ఎస్సీసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గజేంద్ర, జెడ్పీటీసీ అశోక్, సర్పంచ్ జిలాన్ ఖాన్, కోఆప్షన్ సభ్యులు రఫీక్, ఎంపీడీఓ సునంద, స్థానిక నాయకులు సదాశివ రెడ్డి, చాందూ, చిరంజీవు, పెద్దన్న, రవీంద్ర రెడ్డి, ఆది, దాదాపీర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


సోమందేపల్లి: సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ


పెద్దపల్లిలో పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

వైఎస్ జగన్‌కే మా దీవెనలు

మడకశిరరూరల్: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలతో ప్రజలకు మంచి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తామని లబ్ధిదారులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా గెలిపించుకుంటామన్నారు. ఆర్ అనంతపురం సచివాలయ పరిధిలోని పెద్దపల్లి, రేకులకుంట గ్రామాల్లో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిచారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి లబ్ధి పొందిన బుక్‌లెట్‌ను అందించి.. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. మూడు నుంచి నాలుగు సంక్షేమ పథకాలు లబ్ధి పొందామని లబ్ధిదారులు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు సంక్షేమ పథకాలే భరోసా ఇచ్చాయన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ కుల మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా ఎదడగానికి సీఎం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారని వివరించారు. సంక్షేమ పథకాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న చంద్రబాబు నాయుడు మాయమాటలు, అబద్ధాలను ప్రజలు నమ్మరన్నారు. రేకులకుంటలో కొల్లాపురమ్మ దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, సర్పంచ్ అంజినమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ బాబిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రామిరెడ్డి, పంచాయతీ కన్వీనర్లు వెంకటేష్, శివగంగప్ప, కార్పొరేషన్ డైరెక్టర్లు నాగరాజు, అనిత, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర యాదవ్, వైస్ ఎంపీపీలు మూర్తి, శ్రీరామరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, ఎంపీటీసీ లక్ష్మనరసమ్మ, మాజీ ఎంపీపీ బజ్జప్ప, వివిధ కమిటీ నాయకులు కొల్లప్ప, శ్రీనివాసరెడ్డి, వెంకటేష్‌రెడ్డి, సాయిరెడ్డి, హరీష్, నర్సారెడ్డి, గంగాధర్‌గౌడు, వెంకటాచలపతి, విజయరెడ్డి, జయరామిరెడ్డి, నారాయణరెడ్డి, గోవిందరెడ్డి, సత్యనారాయణ, జమ్మానిపల్లి మూర్తి, నరసింహప్ప పాల్గొన్నారు.

మడకశిరరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లు, గృహసారథలతో చర్చించారు. శనివారంలోపు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, ప్రజా ప్రతినిధులు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

అడిగిన కూలీలందరికీ పనులు కల్పిస్తాం

అమరాపురం: జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తామని ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. శుక్రవారం మండలంలోని బసవనపల్లి వద్ద పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించడం జరుగుతుందన్నారు. పనులు చేసే చోట తాగునీరు, నీడ వసతి కల్పిస్తామన్నారు. బిల్లు ఎంత వస్తోంది? పనులు ఏ విధంగా ఉన్నాయి, నీరు నీడ కల్పిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అలాగే అధికంగా ఎండలు ఉండటంతో కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లను అందజేశారు. జాబ్ కార్డు ఉండి పనులకు రాని వారు కూడా ఉపాధి పనులకు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో టీఏ హనుమంతరాయ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ మునిస్వామి

అమరాపురం: అంగన్‌వాడీ కార్యకర్తలు రికార్డులను పక్కగా నిర్వహించాలని ఎంపీడీఓ మునిస్వామి సూచించారు. శుక్రవారం మండలంలోని చిట్నడకు, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కేంద్రానికి వస్తున్న గర్భిణులు, చిన్నారుల వివరాలపై ఆరా తీశారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు.

పండ్ల మొక్కల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి

రొళ్ల: గ్రామాల్లో అర్హత ఉన్న రైతుల నుంచి డ్రైలాండ్ హార్టికల్చర్ (మెట్ట ప్రాంతాల్లో) పండ్ల మొక్కల పెంపకం కోసం దరఖాస్తులు స్వీకరించాలని ప్లాంటేషన్ ఏపీడీ రమేష్‌బాబు, ఏపీడీ జయసింహ, ప్లాంటేషన్ మేనేజర్ వెంకప్ప పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామారావు అధ్యక్షతన రొళ్ల, అగళి మండలాల్లో ఉపాధి పథకంలో పని చేస్తున్న టీఏలు, ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్ ఏపీడీ రమేష్‌బాబు, ఏపీడీ సయసింహ మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకునే రైతులకు ఐదెకరాల్లోపు భూమి ఉండాలన్నారు. మూడేళ్ల పాటు మొక్కల సంరక్షణ కోసం ఉపాధి పథకం కింద బిల్లులు అందజేయడం జరుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ నాగరాజు, టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: పండ్ల మొక్కల పెంపకంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని ఏపీఓ భార్గవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పండ్ల చెట్ల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి కూలీల శాతం పెంచాలన్నారు. కార్యక్రమంలో ఈసీ ఈశ్వా నాయక్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


ఉపాధి సిబ్బందితో సమీక్షిస్తున్న ప్లాంటేషన్ ఏపీడీ రమేష్ బాబు

పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

మడకశిరరూరల్: మండల పరిధిలోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా శుక్రవారం ఆర్ అనంతపురం గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రవిశంకర్ ఆధ్వర్యంలు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 68 మందికి చికిత్సలు చేసి, మందులు అందజేశారు. పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మంచి నీరు ఎక్కువగా తాగాలన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమకుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పీఓ శ్రీనివాసరావు, సర్పంచ్ అంజినమ్మ, అధ్యాపకులు శోభనాయక్, కిశోర్, పూజ, కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారికి విదేశీయుల నుంచి ఆహ్వానం


రాజయోగ టీచర్ వసంతలక్ష్మి

రొద్దం: మండల కేంద్రానికి చెందిన బ్రహ్మకుమారి విశ్వ విద్యాలయం సీనియర్ రాజయోగ టీచర్ వసంతలక్ష్మికి విదేశాల్లో ఉన్న తెలుగువారు ఆహ్వానించినట్లు రొద్దం ఓం శాంతి ఆశ్రమ సంచాలకులు మౌనిక, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాల్లో ఉన్న తెలుగువారు, బ్రహ్మ కుమారీల ఆహ్వానం మేరకు మే1న వెళ్లనున్నట్లు తెలిపారు. వ్యక్తిత్వ వికాసం, రాజయోగ అభ్యాసం తదితర అంశాలపై ఉపన్యాసం చేయనున్నట్లు తెలిపారు. నెల రోజుల పాటు సింగపూర్, మలేసియా, హాంకాంగ్, ఆస్ట్రేలియా దేశాల్లో ఉపన్యాసాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఘనంగా వాసవీమాత జయంతి

హిందూపురం: వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా హైదరాబాద్ సన్నిధి కూచిపూడి డ్యాన్స్ ఆకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం, మహిళా మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం


బోరుకు పూజలు చేస్తున్న చంద్రశేఖరరెడ్డి దంపతులు

గోరంట్ల: స్థానిక పాత చౌడమ్మగుడి వద్ద వైఎస్సార్‌సీపీ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి (వడల చంద్ర) రూ.లక్ష వెచ్చించి తాగునీటి సమస్య పరిష్కరించారు. గుడి సమీపంలోని బోరు బావి తవ్వించి, విద్యుత్ మోటార్‌ను అమర్చారు. శుక్రవారం చంద్రశేఖరరెడ్డి దంపతులు, నూతనంగా గుడి వద్ద అమర్చిన విద్యుత్ మోటారుకు ప్రత్యేక పూజలు చేసి, ప్రారంభించారు. చంద్రశేఖరరెడ్డి దంపతులను చౌడమ్మ భక్తులు అభినందించారు.

సోమఘట్టలో 'ఖాదర్‌వలి'

చిలమత్తూరు: మండలంలోని సోమఘట్ట పంచాయతీలోని చెరువుకిందపల్లిలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఖాదర్‌వలి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రైతు శ్రీనివాసరెడ్డికి చెందిన ఎద్దుల గానుగను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం కాకుండా ప్రాచీన పద్ధతులు వినియోగించడం శుభపరిణామన్నారు.గానుగలో వేరుశనగ నూనె, కొబ్బరి నూనె, ఆముదం నూనె తీసేలా చర్యలు తీసుకోవడం ద్వారా స్వచ్ఛమైన నూనెలకు డిమాండ్ ఏర్పడుతుందన్నారు. అలాగే మందులు వాడని పంటలను పండించడం రైతులు అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ఆయననను విశ్రాంత ప్రొఫెసర్ గంగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సానె ప్రభాకర్ రెడ్డి , రైతులు సత్కరించారు.

శ్రమదానంతో రోడ్డు పనులు

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి మేజర్ పంచాయతీ పరిధిలోని సుబ్బరాయనిపల్లి నుంచి శాసనకోట, బాలిరెడ్డిపల్లి, హిందూపురం మండలంలోని ముద్దిరెడ్డిపల్లి వరకూ శ్రమదానంతో రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం తహసీల్దారు సౌజన్యలక్ష్మీ చొరవతో సుబ్బరాయని పల్లిలో జెడ్పీటీసీ శ్రీరామప్ప, సర్పంచ్ శ్రీరామప్ప నేతృత్వంలో రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించారు.

గ్రామీణ విద్యార్థుల కోసమే డిజిటల్ లైబ్రరీ

- కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డాంగ్‌లీ

పెనుకొండ: గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసమే పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకోసం లైబ్రరీ బ్లాక్ ఏర్పాటు చేసినట్లు కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డాంగ్‌లీ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కళాశాలలో కియా ఇండియా ఆర్థిక సహకారంతో నిర్మించిన కియా లైబ్రరీ బ్లాక్‌ను శుక్రవారం సీఈఓ కబ్డాంగ్‌లీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పెనుకొండ పరిసర ప్రాంత విద్యార్థులకు అనుకూలంగా కియా ఇండియా లైబ్రరీ నిర్మించినట్లు తెలిపారు. తద్వారా పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం, కొత్తచెరువు ప్రాంతాలకు చెందిన 83 గ్రామాల గ్రామీణ విద్యార్థులు ప్రయోజనం పొందుతారన్నారు. విద్యార్థులకు ఈ సదుపాయం వల్ల పెనుకొండ డిగ్రీ కళాశాల లెర్నింగ్ హబ్‌గా మారనుందన్నారు. ప్రిన్సిపాల్ నీలం రమేష్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో కియా లైబ్రరీ బ్లాక్‌ను ప్రారంభించడం సంతోషించదగిన విషయమన్నారు. సమావేశంలో అధ్యాపకులు ప్రతాప్, రంగనాయకులు, కియా ప్రతినిధులు సోమశేఖరరెడ్డి, పీఆర్ఓ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.


కియా ఇండియా లైబ్రరీ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న సీఈఓ కబ్డాంగ్ లీ



ఉష్ణోగ్రత సమాచారం

(గరిష్టం)

హిందూపురం	: 36.0
పెనుకొండ	: 38.0
మడకశిర	: 36.0

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

మడకశిరరూరల్: మండల పరిధిలోని ఆర్ అనంతపురం సచివాలయం పరిధిలోని రేకులకుంట గ్రామంలో శనివారం ఉదయం 7 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ అంజినమ్మ, ఎంపీపీ కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు. నాయకులు, వలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

గోరంట్ల: మండలంలోని పాలసముద్రంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రఘునాథగుప్త, మండల కన్వీనర్ గొల్ల లక్ష్మీనరసప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు.

సచివాలయం తనిఖీ

మడకశిరరూరల్: మండలంలోని హరేసముద్రం సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీఓ సానిబాయి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదే విధంగా ఆధార్ సేవలను పర్యవేక్షించి ప్రజలు ఇబ్బంది పడకుండా సకాలంలో ఆధార్ సేవలను అందించాలన్నారు. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించాలని ఆదేశించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలన్నారు. గ్రామాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శైలజ, ఉద్యోగులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

మడకశిరరూరల్: మండల పరిధిలోని సిద్దగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం సర్పంచ్ రంగనాథ్ సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యార్థులు చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించారని తెలిపారు. భోజన పథకం రుచికరంగా ఉందని రోజులు ఇలానే నాణ్యతతో కూడిన భోజనం విద్యార్థులకు వడ్డించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


హిందూపురం: కిరికెర పంచాయతీ వీవర్స్ కాలనీలో ప్రజా సర్వే నిర్వహిస్తున్న దృశ్యం


రొద్దం: తురకలాపట్నంలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

హిందూపురం: కులమతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరించారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కిరికెర పంచాయతీలోని వీవర్స్ కాలనీలో సర్పంచ్ భాగమ్మ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు.కార్యక్రమంలో మూర్తి, నరేంద్ర, వెంకటేష్, సుబ్బు, రంగయ్య, మంజునాథ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 3, 4, 25, 27 తదితర వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, వార్డు ఇన్‌చార్జులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

పెనుకొండ రూరల్: అర్హత ఉన్న ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించడమే, ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండంలోని వెంకటగిరిపాళ్యం, అమ్మవారిపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు శ్రీనివాసలు, బైపురెడ్డి, దివాకర్ రెడ్డి, వెంటనారాయణరెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆదినారాయణ, సచివాలయ కన్వనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ఇంటింటా 'జగనన్నే మా భవిష్యత్తు'

రొద్దం: మండలంలోని వివిధ గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటా వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోని వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కేపీ శ్రీనివాసులు, ఎంపీటీసీ మాధవీశ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజారెడ్డి, సచివాయల కన్వీనర్ పి.నాగేంద్ర, గృహసారథులు పాల్గొన్నారు.

పరిగి: మండలంలోని మోదా, పరిగి గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నే మా భవిష్యత్' విజయోత్సవ ర్యాలీ

హిందూపురం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రజల ఆదరణతో విజయవంతమైందని వైఎస్సార్‌సీపీ శ్రేణులు తెలిపారు. ఈసందర్భంగా హిందూపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ మహమ్మద్‌ఇక్బాల్ ఆధ్వర్యంలో శనివారం భారీగా విజయోత్సవ బైక్‌ర్యాలీ చేపడుతున్న పార్టీ శ్రేణులు తెలిపాయి. ఉదయం 11 గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా బెంగళూరు రోడ్డులోని ఆర్‌కె ఫంక్షన్ హాల్ వరకూ భారీ బైక్ ర్యాలీ చేపట్టామన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కన్వీనర్లు, పార్టీముఖ్యులు, గృహసారథులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు.

క్లుప్తంగా

చదివిన పాఠశాలకు చేయూత


శాటిలైట్స్‌పై రూపొందించిన ప్రాజెక్టును పాఠశాలకు అందజేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: చదివిన పాఠశాలకు చేయూతనివ్వాలని సంకల్పించిన పూర్వ విద్యార్థి అలీషా జాస్మిన్ ఆలోచన అభినందనీయమని అల్‌హిలాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అక్బర్ షరీఫ్ అన్నారు. అల్‌హిలాల్ పాఠశాల పూర్వ విద్యార్థిని అలీషా జాస్మిన్ కృష్ణా జిల్లా నందిగామలో ఎల్రక్టానిక్స్ కమ్యూనికేషన్ విద్యలో ఇంజినీరింగ్ చదువుతూ సిద్ధం చేసిన ప్రాజెక్టును తాను చదివిన పాఠశాలకు అందజేసింది. శుక్రవారం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని అలీషా జాస్మిన్ తల్లి సల్మాబాను, గురువు రాజు, గైడ్ టీచర్ రంజిత్, కృష్ణ చేతుల మీదుగా హెచ్ఎం, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులకు ప్రాజెక్టును అందజేసింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫాజియా, షబీనా, లక్ష్మీకాంత్, పాఠశాల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు ఇంటర్వ్యూలు

చిలమత్తూరు: మండలంలోని వివిధ సచివాలయాల్లో ఖాళీ అయిన వలంటీర్ పోస్టల భర్తీకి శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ రామ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిలమత్తూరు గ్రామ సచివాలయం నుంచి ఒకరు, వీరాపురం నుంచి ఒకరు, చిలమత్తూరు -1 నుంచి ఇద్దరు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

ఓటుహక్కుపై వినూత్నంగా అవగాహన


చేతులకు మెహందీ రాసుకుని అవగాహన కల్పిస్తున్న మహిళలు

పావగడ: ఓటు హక్కు వినియోగ ప్రాధాన్యతపై మహిళల్లో అవగాహన కల్పించేందుకు స్థానిక మున్సిపల్ శాఖ వినూత్న రీతిలో మెహందీ ప్రచారానికి శుక్రవారం శ్రీకారం చుట్టింది. సుమారు 30 మంది మహిళలు తమ చేతులపై 'నేను ఓటు హక్కు వినియోగించుకుంటాను.. మీరు ఓటు హక్కు వినియోగించుకోండి' అనే అక్షరాలను రాసుకుని ప్రచారం చేయడం అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో మున్సిపల్ ముఖ్యధికారి షంషుద్దీన్, అధికారులు ఆర్వో మంజునాథ్, జ్ఞానేశ్ బాబు, శాంతప్ప, జిలానీ, గిరిజమ్మ, రేణుకమ్మ, ప్రతిమ, రాజేశ్వరి పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకర్ బోల్తా



రొళ్ల: అగళి మండలం మధూడి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై వన్నారనపల్లి క్రాస్ వద్ద శుక్రవారం తాగునీటి ట్యాంకర్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. వివరాలు.. స్థానిక సీహెచ్‌సీ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ నుంచి వివిధ గ్రామాలకు ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మీనీ ప్లాంట్‌కు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. వన్నారనపల్లి వైపు వెళుతున్న ట్రాక్టర్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఆ సమయంలో పక్కనే ఎవరు లేకపోవడతో పెద్ద ప్రమాదం తప్పింది. తర్వాత జేసీబీ సహాయంతో ట్యాంకర్‌ను పైకి లేపి, యథావిధిగా నీటిని సరఫరా చేయడానికి తరలించారు. ట్యాంకర్‌లో సగం నీరు ఉండడంతోనే మలుపు వద్ద బోల్తా పడిందని స్థానికులు తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


మాట్లాడుతున్న ఏజీఎం అనిల్ కుమార్

సోమందేపల్లి: మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో కెనరా బ్యాంకు ద్వారా ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంకు ఏజీఎం అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగడానికి ప్రణాళికతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సాయినాథ్ రెడ్డి, స్థానిక బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు, ఏపీఎం రామాంజనేయులు, రిటైర్డ్ మేనేజర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

రొద్దం: చిన్నమంతూరులోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ తనిఖీ చేశారు. విద్యారులు, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. మౌలిక వసతులపై ఆరా తీశారు. అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి పనులను తనిఖీ చేసి, మస్టర్‌ను పరిశీలించారు.

సంక్షిప్త సమాచారం

గుర్తింపు కార్డుల పంపిణీ

రొళ్ల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం గత నెలలో శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్ర వలంటీర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ క్రిష్ణప్ప, మండల పరిషత్ ఏఓ ఆరాధ్య, ఆపదమిత్ర వలంటీర్లు పరమేష్, అశోక్, మహాదేవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి

పావగడ: స్థానిక కాంగ్రెస్ అసమ్మతి నాయకుల్లో మొదటి స్థానంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే సోమ్లానాయక్ కుమార్తె, కాంగ్రెస్ టికెట్టుకు తీవ్రంగా పోరాడిన మాజీ జెడ్పీ సభ్యురాలు గాయత్రి బాయి యథాతథంగా తాను కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమ్లానాయక్ అనారోగ్య సమస్యలతో బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్ విజయానికి తోడ్పడతానన్నారు. ఇదిలా వుంటే మరో కాంగ్రెస్ అసమ్మతి నేత మైలారరెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీకి, ఓబీసీ సమితి ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. రాజీనామా చేసిన మరుసటి రోజే అతడిని కాంగ్రెస్ హైకమాండ్ సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో మైలారరెడ్డిపై పడిన వేటుతో జాగ్రత్త పడిన గాయత్రి బాయి రూటు మార్చి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా విధులు నిర్వహిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

జూదరుల అరెస్ట్

రొళ్ల: మండల పరిధిలోని గుడ్డగుర్కి పరిసర ప్రాంతాల్లో జూద కేంద్రంపై దాడి చేసినట్లు శుక్రవారం సాయంత్రం ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. మడకశిర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో 11 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. రూ.48,680 నగదు స్వాధీనం చేసున్నామన్నారు. 11 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పెనుకొండ రూరల్: కొండంపల్లి సమీపంలో జూదం ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. కొండంపల్లికి చెందిన రామకృష్ణ, నాగరాజు, గంగాధర్, ఆంజనేయులు, రామాంజినాయక్ పట్టుబడినట్లు తెలిపారు. వారి నుంచి రూ.3,130 నగదు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

3న సేవా సదన్ మందరం ప్రారంభం

రొద్దం: మండల కేంద్రంలోని పెన్నానది ఒడ్డున నూతనంగా నిర్మించిన పర్తిసాయి సేవా సదన్ మందిరం మే 3న ప్రారంభోత్సవం చేయనున్నట్లు సత్యసాయి సేవాసమి మండల కన్వీనర్ అంజినరెడ్డి శుక్రవారం తెలిపారు. 2వ తేదీ నుంచి 3 వరకూ పూజలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌జే రత్నాకర్, సత్యసాయి సేవా సంస్థల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుని లక్ష్మణ, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణమూరి హాజరు కానున్నట్లు తెలిపారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

హిందూపురం టౌన్: అనాథ మృతదేహానికి విజన్ ఇన్‌కో ఫౌండేషన్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణంలోని కంచికామాక్షి కల్యాణ మండపం వద్ద వన్‌టౌన్ పోలీసులు గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి ఆచూకీ లభించకపోవడంతో విషయాన్ని మెడికల్ సూపరింటెండెంట్ రోహిల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సమాచారం మేరకు విజన్ ఇన్‌కో ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి శుక్రవారం మోతుకుపల్లిలోని శ్మశాన వాటికలో అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దిలీప్‌కుమార్, అఖిల్ కుమార్, రమణారెడ్డి, ఆదినారాయణప్ప, తేజ, విజయ్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.